

మురళీమోహన్ రాజుకు పురస్కారం

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పాండిచ్చేరి లోని శెన్ బాగ హోటల్ న్వెన్షన్ సెంటర్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ సేవలందించిన సమాజ సేవకులకు జీవిత సాఫల్య పురస్కార ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, సమా జసేవకులు, రచయిత కె.మురళీ మోహన్ రాజు చేస్తున్న సేవల్ని గుర్తిస్తూ "జీవిత సాపల్య పురస్కారం" పాండిచ్చేరి కేంద్ర కారాగారం జైలు సూపరెండెంట్ వి.భాస్కరన్ చేతుల మీదుగా మురళీ మోహన్ రాజు అందుకున్నారు. కన్నడ ఫిల్మ్ డైరెక్టర్,రైటర్ డాక్టర్ గుణవంత మంజు, సేంద్రియ వ్యవసాయ మోటివేటర్ స్పీకర్ సి.రాజేంద్రన్, కర్ణాటక స్వచ్ఛంద సేవకులు శిలాజ జీవనందన్, ప్రముఖులు టి.షీతలాదేవి, పి.బాలగంగాధరన్, రాజా వేణుగోపాల్ ఉన్నారు.

ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడి కేసులో

ఏడుగురు నిందితులు అరెస్టు

వారిలో ఇద్దరు పలు కేసుల్లో నిందితులు - వివరాలు వెల్లడించిన ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కావలి సమీపంలోని మద్దూరుపాడు వద్ద ఈనెల 26వ తేదీన ఆర్‌టిసి డ్రైవర్‌పై జరిగిన దాడి ఘటనకు సంబంధించి ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్‌పి కె తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. ఆదివారం నెల్లూరులోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో విలేకర్ల సమావేశం నిర్వహించిన ఎస్‌పి నిందితుల వివరాలు వెల్లడించారు. వెంకన్నపాళెం గ్రామానికి చెందిన బండి విల్సన్, అల్లూరు, ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన పుట్టా శివకుమార్‌రెడ్డి, అలియాస్ మహేంద్రరెడ్డి, ఏఎస్ పేట మండలం, గుడిపాడు గ్రామానికి చెందిన షేక్ ఖాజావల్లి అలియాస్ మల్లి, కావలి , ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన కుప్పాల వంశీ, నెల్లూరు , మైపాడు రోడ్డు ప్రాంతానికి చెందిన షేక్ కలీమ్, అలియాస్ చోటు, ఇందుకూరు పేట, నారాయణరెడ్డి పేట గ్రామానికి చెందిన షేక్ ఇలియాజర్, కావలి ఆర్‌ఆర్ వీధి ప్రాంతానికి చెందిన షస్త్రక్ బాజీ అను ఏడుగురు నిందితులను కావలి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీన విజయవాడ ఆటోనగర్ ఆర్‌టిసి డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు బెంగుళూరు నుంచి విజయవాడకు వెళ్తుందన్నారు. బస్సు కావలి డిపో నుంచి విజయవాడ వెళ్తున్న క్రమంలో పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపం వద్ద అడ్డుగా ఉన్న కారును తొలగించాలని బస్సు డ్రైవర్ హారన్ కొట్టారన్నారు. దానిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కారులో ఉన్న వారు డ్రైవర్‌తో ఘర్షణ పడ్డారన్నారు. ప్రయాణికులు, స్థానికులు అడ్డుకోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారన్నారు. తర్వాత బస్సు బయలుదేరిందన్నారు. బస్సును వెంబడించిన వారు కావలి జాతీయ రహదారి, మద్దురుపాడు సర్వీసు రోడ్డు దాటిన తర్వాత ఆర్‌టిసి బస్సును అడ్డగించి కార్లను అడ్డంగా పెట్టారన్నారు. డ్రైవరు బొందిలి రామ్ సింగ్‌ను కిందకు దించి దాడికి పాల్పడ్డారన్నారు. సహచర ఆర్‌టిసి డ్రైవరు టి. శ్రీనివాసరావుపై దాడికి ఉపక్రమించారన్నారు. ఈ దాడికి సంబంధించిన వీడియోను బస్సులోని ప్రయాణికులు తమ సెల్‌ఫోన్లో చిత్రీకరిస్తున్న విషయాన్ని గుర్తించిన నిందితులు సదరు సెల్‌ఫోన్‌ను నేలకేసి కొట్టి ధ్వంసం చేశారన్నారు. ఈ ఘటనపై కావలి రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) డి.హిమవతి, కావలి డిఎస్‌పి ఎం.వెంకటరమణల పర్యవేక్షణలో కావలి రూరల్ సిఐ ఎం.రాజేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు ప్రారంభించి తుమ్మలపెంట రోడ్డు నుంచి జాతీయ రహదారికి వెళ్తున్న నెంబరు ప్లేటు లేని కారును తనిఖీ చేయగా అందులో నిందితులు ఉన్నారన్నారు. వారిలో వీడియో ఆధారంగా ఆర్‌టిసి డ్రైవర్‌పై ఎవరు దాడికి పాల్పడింది గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేసిన బండి విల్సన్, పుట్టా శివకుమార్‌రెడ్డి ఇది వరకూ నేరచరిత్ర కలిగిన వారేనన్నారు. ఈ దాడి కేసును హత్యాయత్నం కేసుగా నమోదు చేశామని, కోర్టులో విచారణ వేగవంతంగా పూర్తి చేసి నాలుగు నెలల్లోగా నిందుతులకు శిక్ష విధించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎస్‌పి తెలిపారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

మాట్లాడుతున్న నాయకులు

డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ

కార్యక్రమాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు : డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ రూరల్ కమిటీ పిలుపు నిచ్చింది. ఆదివారం వేదాయపాళెం ప్రాంతంలోని మన్సూర్ భవన్‌లో డివైఎఫ్ఐ రూరల్ కమిటీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డివైఎఫ్ఐ నాయకులు దేవతాటి రాజా అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మాజీ డివైఎఫ్ఐ నాయకులు కొండా ప్రసాద్, సంపత్ కుమార్, డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు వంకదారి శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు గోను చైతన్యలు మాట్లాడుతూ డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నవంబర్ మొదటి వారంలో రూరల్ ప్రాంతంలో ఉన్న డివైఎఫ్ఐ జెండాలను ఆవిష్కరించాలని పులుపు నిచ్చారు. అనంతరం విశాఖ ఉక్కు పరిరక్షణకై, కడప ఉక్కు సాధనకై, ఈ నెల 8వ తేదీన జరుగు బంద్ ను జయప్రదం చేయడానికి విద్యాసంస్థలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 15వ తేదీన విజయవాడలో జరుగుతున్న ప్రజా రక్షణ బేరి బహిరంగ సభకు డివైఎఫ్ఐ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. డివైఎఫ్ఐ రూరల్ కమిటీ సభ్యులు అఖిల్, డి.అనిల్, రోషన్ పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలు మరువలేనివి : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా రక్షణ కోసం, శాంతిభద్రల పరిరక్షణ నిమిత్తం అహర్నిశలు శ్రమించే పోలీసుల త్యాగాలు మరువలేనివని ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పోలీసు అమర వీరుల వారోత్సవాల కార్యక్ర మాల్లో భాగంగా కళాశాల విద్యార్థులకు ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో పోలీసు త్యాగాలపై సెమినార్ నిర్వహిం చారు. విద్యార్థులనుద్దేశించి ఎస్‌పి మాట్లాడుతూ ఎటువంటి సమస్య, విపత్కర పరిస్థితులు వచ్చినా మొదట గుర్తు వచ్చేది పోలీసే. పోలీసు విధి నిర్వహణ శ్రమతో కూడుకున్నదన్నారు. 1959, అక్టోబరు 21 న హిమాలయాల్లోని లడక్ ప్రాంతంలో జవానులును బలిగొనడంతో వారి వీర మరణానికి చిహ్నంగా ప్రతి సంవత్సరం సంస్మరణ దినం జరుపుకుం టున్నా మన్నారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కొరకు పోలీసులు చేస్తున్న త్యాగాలను గురించి తెలియజేస్తూ, పోలీసులకు కతజ్ఞతలు తెలిపారు. నగర డిఎస్‌పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి. (క్రైమ్స్), లీగల్ అడ్వైజర్, మోటివేషనల్ స్పీకర్ నరసింహారెడ్డి, నారాయణ కళాశాల ప్రొఫెసర్ శ్రీధర్, రూరల్, ట్రాఫిక్, డిటిసి, డిఎస్‌పి, నగర సిఐ , ఇతర అధికారులు ఉన్నారు.

కందుకూరు : విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం తణప్రాయంగా అర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన పోలీసు అమరవీరుల దినోత్సవం జరుపుకుంటామని కందుకూరు డిఎస్‌పి రామచంద్రా చెప్పారు. ఈ సంవత్సరం పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్సవాలలో భాగంగా ఆదివారం కందుకూరు సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో కందుకూరులోని వెంగమాంబ కళ్యాణమండపంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు మొత్తం కలిసి 73 మంది రక్త దానం చేశారు. వారందరికీ కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చెన్నా రామాంజనేయులుకి, ఒంగోలు రెడ్ క్రాస్ బందానికి పోలీసు ఆదికారులు ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

కందుకూరులో పోలీసులను అభినందిస్తున్న డిఎస్‌పి రామచంద్ర

భూముల రీ సర్వే తప్పుల తడక

మృతుల పేర్లతో పాస్ పుస్తకాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

భూ వివాదాలకు చెక్ పెట్టాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభు త్వం రీ సర్వే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రీ సర్వే కార్యక్రమం ఎలా సాగుతోందో తెలియదు గానీ.. తోటపల్లిగూడూరు మండలంలో చేపడుతున్న రీ సర్వే ప్రక్రియలో చిత్ర,విచిత్రాలు కనిపిస్తున్నాయి. తప్పులు తడకలుగా సాగుతున్న రీ సర్వేతో రైతు లు తలలు పట్టుకొంటున్నారు. మండంలోని చిన్నచెరుకూ రు గ్రామానికి చెందిన మాగుంట విజయభాస్క ర్ రెడ్డి 15 సంవత్సరాల కిందట మృతిచెందారు.ఆ రైతు తా ను జీవించివున్న కాలంలో కూడా పట్టాదార్ పా స్ పుస్తకం కోసం కనీసం దరఖాస్తు కూడా చేసు కోలేదు. అయితే ఇక్కడ విచిత్రం ఏమిటంటే 15 ఏళ్ల కిందట చనిపోయిన విజయ భాస్కర్ రెడ్డి పే రుతో తాజాగా చేపట్టి రీ సర్వేలో ఖాతా నెంబర్ 602, ఎల్.పి నెంబర్ 240లో 0.84 ఎకరాల భూమి ఉననట్లు రెవెన్యూ శాఖ అధికారులు పట్టా దార్ పాస్ పుస్తకాన్ని సిద్ధం చేయడం గమనర్హాం. పాపిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన రై తు గంగపట్నం రంగారెడ్డి నరుకూరు సర్వే నంబ ర్ 171లోని 1.80 ఎకరాల భూమిని నీలకంఠం రవీంద్రారెడ్డి అనే రైతుకు విక్రయించారు. రీ సర్వే ప్రకారం 1.80 ఎకరాలుగా వున్న ఈ భూమి విస్తీర్ణం పట్టాదార్ పాసుపుస్తకంలో 1.88 ఎకరాల విస్తీర్ణంగా నమోదు కావడం గమనార్హం.



Revenue Department - Andhra Pradesh
Title deed Cum Pattadar Passbook
Index (XIV) Sub-Rule (4) of Rule (26)

District : SRI POTTI SRIRAMULU NELLORE — Division : NELLORE
Mandal : THOTAPALLIGUDUR — Village : NARUKURU

Sl. No.	Land Parcel Number	Old Sy.No./ Sub Division	Land Parcel Total Extent (Acers/cents)	Land Classification (Dry/Wet)	Mode of Acquisition 1.Succession 2.Sale 3.Other Transactions
1	2	3	4	5	6
1	246	152-B1,170,17	1.80	Wet	Purchase

తప్పుల తడకగా ఉన్న పత్రం

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుపే లక్ష్యంగా పెట్టుకొని నాయకులు, కార్యకర్తలు పనిచేయాని డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం నగరంలోని స్థానిక ఇందిరాభవన్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్, నెల్లూరు జిల్లా డిసిసి అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపును లక్ష్యంగా చేసుకుని జిల్లాలో ప్రతీ నియోజకవర్గ పరిధిలోని అన్నీ మండలాలు గ్రామాల్లో పర్యటించి ఓటర్లను చైతన్యవంతులుగా చేసి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని అన్నీ నియోజకవర్గ ఇన్చార్జీలకు,అనుబంధ సంఘాల ఛైర్మన్లకు, మండలాధ్యకులకు దిశానిర్దేశ్యం చేశామన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం ప్రారంభం అయ్యిందని, బీజేపీ నిరంకుశ పాలనకు ప్రతిఫలంగా ఇప్పటికే పలు రాష్ట్రాల్లో పూర్తిగా బీజేపీ విఫలమైందని, మనస్ఫూర్తిగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారని అందుకు తాజాగా కర్నాటక రాష్ట్ర ఎన్నికలే ఉదాహరణగా నిలిచాయని హర్షం వ్యక్తం చేశారు. పీసీసీ ఉపాధ్యక్షులు సీవీ.శేషారెడ్డి, ఉడతా.వెంకట్రావు,పీసీసీ అధికార ప్రతినిధి లేళ్ళపల్లి.సురేష్ బాబు,డీసీసీ ఉపాధ్యక్షులు తలారి.బాల సుధాకర్,గోపాల్ రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జీలు షేక్.ఫయాజ్, చింతల.వెంకట్రావు, దుద్దుకూరు.రమేష్ నాయుడు,కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏటూరి.శ్రీనువాసులు రెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు దేవకుమార్‌రెడ్డి

ఇంటింటా టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : చంద్రబాబు అక్రమ నిరసనగా టిడిపి పిలుపుమేరకు బాబుతో నేను కార్యక్రమాన్ని మండలంలోని పందలపాడులో ఆదివారం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు , పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచారు. చివరిగా స్థానిక చర్చి వద్ద జరిగిన ప్రజావేదికలో నాగేశ్వరరావు మాట్లాడారు. అనేక రకాల హామీలతో జనాల చేత ఓట్లు వేయించుకుని ఎన్నికలయ్యాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కందుకూరులోనూ పార్టీ గెలుపుకు మద్దతు తెలపాలని ఆయన కోరారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

మంత్రులు ప్రజలకు క్షమాపణ చెప్పాలి : టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు : వంచనకు గురైన ప్రజలకు క్షమాపణలు చేసిన తర్వాతే వైసిపి మంత్రులు సామాజిక బస్సు యాత్రలు చేయాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ మొహం పెట్టుకొని మంత్రులు, వైసిపి ఎంఎల్ఎలు సామాజిక సాధికార బస్సుయాత్ర చేస్తారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గోచిపాతల మోష్ ఓక ప్రకటనలో నిలదీశారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలో జరిగే వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రను అడ్డుకుంటామన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనారిటీల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించినందుకా వైసిపి సామాజిక సాధికార బస్సుయాత్ర చేస్తుంని ప్రశ్నించారు.

ఆర్‌టిసి కార్మికుల నిరసన

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలోని సమీపంలో ఆటోనగర్ ఆర్‌టిసి డిపో డ్రైవర్ రాంసింగ్ పై దుండగులు చేసిన దాడికి నిరసనగా కందుకూరు డిపోలో ఆదివారం అన్ని యూనియన్లు జెఎసిగా ఏర్పడి గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.వై .కొండలు అధ్యక్షత వహించారు. ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు ఎం.ఎస్.ఎన్ .రాజు మాట్లాడుతూ నిందితులు అరెస్టు చేసి వారిపై నాను బైలబుల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు .ఎన్ ఎం యు అధ్యక్షులు కోటయ్య, వైఎస్ఆర్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ నాయకులు కోటేశ్వరరావు సంఘీభావం తెలిపి దుండగులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జెఎసి నాయకులు సి సి ఎస్ డెలిగేట్ సుబ్బారావు , సదానందం, శివకష్ణ ,రహమతుల్లా, కే శ్రీనివాసరావు, రమణారెడ్డి, కష్ణారెడ్డి ,గంగాధర్ ఉన్నారు.

నిరసన తెలుపుతున్న కార్మికులు

కొనసాగుతున్న 'జనం కోసం జనసేన'

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేందుకే జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గి శెట్టి సుజయ్ బాబు పేర్కొన్నారు . గత 250 రోజులుగా నెల్లూరులో నిర్విరామంగా సాగు తున్న జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ఆదివారం బాలాజీ నగర్ నుంచి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను తెలుపుతున్నామ ని అన్నారు. రాష్ట్ర నాయకులు సుందర రామిరెడ్డి , జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, చిరంజీవి యువత అదుక్షులు సురేష్ ఏగి , నగర ప్రధాన కార్యదర్శులు కంతర్ , కరీం , నగర డివిజన్ ఇన్చార్జిలు పవన్ , శ్రీకాంత్ , హరి కష్ణ , అజయ్ , సాయిబాబా , కిషోర్ , అలేఖ్ , ఇంతియాజ్ , పవన్ , నగర కార్యదర్శులు జీవన్ , శ్రీనివాస్ ముదిరాజ్ నగర నాయకులు షారు , రమేష్ రాజు , సాయి , మని , ప్రవీణ్ ఉన్నారు.

న్యాయం కావాలి- నిజం గెలవాలి

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ కళ్లకు గంతలు కట్టుకుని టిడిపి శ్రేణుల నిరసన

నెల్లూరులో నిరసన తెలుపుతున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి పిలుపుమేరకు నిజం గెలవాలి కార్యక్రమాన్ని కందుకూరులో టిడిపి శ్రేణులు ఆదివారం సాయంత్రం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు తో పాటు పార్టీ నాయకులందరూ కళ్ళకు గంతలు కట్టుకొని కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం ఎదుట రోడ్డుపై నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. న్యాయం కావాలి, నిజం గెలవాలి, సైకో ముఖ్యమంత్రి డౌన్ డౌన్, చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పార్టీ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, చిలకపాటి మధు, షేక్ రఫీ, వడ్డేళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, అల్లం వెంకటేశ్వర్లు, గుళ్ళా సుధాకర్, కూనం నరేంద్ర, రావి వెంకటేశ్వర్లు, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ మున్నా, పొడపాటి మహేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, ముప్పవరపు వేణు, పులి నాగరాజు, కొత్తూరి వెంకట సుధాకర్, కోటపూరి శ్రీను, కల్లూరి శైలజ, కంసాని మయూరి ఉన్నారు.

కందుకూరులో..

నెల్లూరు అర్బన్ : తెలుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకు నిరసనగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో "నిజం గెలవాలి, చంద్రబాబు నాయుడుకు వేసిన సంకెళ్ల బద్దలు కావాలంటూ ' కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు. ఎంఎల్ల కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిలు దొడ్డపనేని రాజా నాయుడు, జెన్ని రమణయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి, కార్పొరేటర్లు చేజర్ల మహేష్, భీమినేని మురహరి, బద్దెపూడి నరసింహ గిరి, క్లస్టర్ ఇంచార్జు లు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, నెల్లూరు మురళి, టిడిపి నాయకులు పురుషోత్తం యాదవ్, చెక్క సాయి సునీల్, దారా మల్లి, పిగిలం నరేష్, బ్రహ్మారెడ్డి, నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, షంషుద్దీన్, అద్దంకి కష్ణ, శ్యామ్, శ్రీనాథ్, రసూల్ ఉన్నారు.

తోటపల్లిగూడూరు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అక్రమం అంటూ టీడీపీ నాయకులు పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా టిడిపి పిలుపు మేరకు, మాజీ మంత్రి సోమిరెడ్డి. చంద్రమోహనరెడ్డి సూచనలతో ఆదివారం తోటపల్లిగూడూరు మండలం, నరుకూరులో టిడిపి శ్రేణులు నిరసన చేపట్టారు. గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరికాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి పార్లమెంట్ టిడిపి కార్యదర్శి కొణతం. రఘుబాబు, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పాకం. వెంకయ్య, జనసేన మండల యువత అధక్షుడు మద్దినేటి. శరతకుమార్ ఉన్నారు.

తోటపల్లి గూడూరు మండలంలో..

కందుకూరులో వ్యక్తి దారుణ హత్య

వివాహేతర సంబంధం నేపథ్యంలో దారుణం ?

ప్రజాశక్తి-కందకూరు : కందుకూరు పట్టణంలో వెంకటేశ్వర్లు (40) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. నెల్లూరు జిల్లా అల్లూరు మండలానికి చెందిన వెంకటేశ్వర్లు కందుకూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన ఓ యువతని పెళ్లి చేసుకున్నాడు. ప్రస్తుతం కందుకూరు పట్టణం కేసరగుంటకాలనీలో నివాసముంటూ వెంకటేశ్వర్లు బెల్దారి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి 8 గంటల సమయంలో వెంకటేశ్వర్లుని మహాదేవపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బయటికి తీసుకెళ్లాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. రాత్రి ఇంటికి రాలేదు. ఆదివారం మాచవరం రోడ్డులోని ఓ పాడుబడిన గదికి సమీపంలో వెంకటేశ్వర్లు శవమై కనిపించాడు. వెంకటేశ్వర్లు శవం పడి ఉన్న చోట మద్యం సీసాలతో పాటు రక్తంతో తడిసి ఉన్న ఓ పెద్ద రాయి ఉంది. రాయితో కొట్టడం వల్లనే వెంకటేశ్వర్లు మృతిచెందినట్లు పోలీసులు అను మానిస్తున్నారు. వెంకటేశ్వర్లుకు భార్య, ఒక కుమారుడు ,కుమార్తె ఉన్నారు, వివాహేతర సంబంధం నేపథ్యంలో వెంకటేశ్వర్లు హత్య జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని కందుకూరు సిఐ నఫీస్ భాషా, కందుకూరు పట్టణ ఎస్ఐ హనీఫ్ పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. వెంకటేశ్వర్లు మతదేహాన్ని శవ పరీక్ష కోసం కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.

వెంకటేశ్వర్లు(ఫైల్)

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు, ఇన్‌సెట్లో హత్యకు గురైన వెంకటేశ్వర్లు

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు..

సోదరుని ఆరోగ్యం కోసం జోలె పట్టిన చెల్లెళ్లు

ప్రజాశక్తి -పొదలకూరు : పట్టుమని 18 ఏళ్లు కూడా లేని ఓ కుర్రాడు వింత జ్వరంతో బాధపడుతూ ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నాడు. దాతలు సకాలంలో స్పందిస్తే అతనికి నూరేళ్ల జీవితాన్ని అందించవచ్చు. మండలంలోని యాదవ వీధికు చెందిన పథ్వీ హేమచరణ్ గత కొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతుండగా పొదలకూరు, నెల్లూరులోని పలు ఆస్పత్రులలో వైద్యం చేయించారు. జ్వరం తగ్గకపోగా, చెన్నై లోని వెళ్లూరు సిఎంసి హాస్పిటల్ లో మెరుగైన వైద్యం కోసం చేర్పించారు. ఇప్పటి వరకు వైద్యం కోసం సుమారు రూ. 3 లక్షలు ఖర్చు చేశారు. ఆరోగ్యం మెరుగుపడలేదు. ఈ తరుణంలో అతని సోదరి పొదలకూరులో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది.. అన్న ఆరోగ్యం పట్ల ఆందోళన చెందిన ఆమె తన ఇద్దరు స్నేహితురాళ్లతో కలిసి స్థానిక నిమ్మకాయల మార్కెట్ వద్ద పరిచయస్తులను కలిసి తమకు సాయం చేయాలంటూ ప్రాధేయ పడుతుండడం చూపరులను కలిచివేసింది.ఆ కుటుంబానికి సహాయం చేయాలనుకునే వారు ఫోన్ పే 9666897512 నంబర్ కు తమ సహాయాన్ని అందజేయాలని కోరారు.

చందన 'సిఎంఆర్' వీక్లీ డ్రా విజేత వసుధ

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : సిఎంఆర్ చందన దసరా , దీపావళి నేపథ్యంలో నిర్వహిస్తున్న 4 వ వీక్లీ డ్రా హీరో హోండా బైక్ డ్రా ను చైతన్య విద్యా సంస్థల చైర్మన్, ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తీశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో కావలికి చెందిన అర్.వసుధ కూపన్ నెంబర్ : 73433 హీరో హెూండా బైక్ విజేతగా నిలిచారు. గత వారం డైలీ డ్రా విజేతలు 35 మందికి గ్రైండర్లు, మిక్సీలు, కుక్కర్లు, ఇండక్షన్ స్టవ్ కడాయి చెట్లను అందజేశారు ఈ సందర్భంగా ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్ల కిందట నెల్లూరులో చందనా బ్రదర్స్ షాపును నెలకొల్పారన్నారు. నెల్లూరు ప్రజల హదయాలను గెలుచుకుందన్నారు. పండుగల సందర్భంగా విలువైన గృహోపకరణాలు, మోటర్ బైకులు కార్లు వినియోగదారులకు అందజేయడం అభినం దనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజీయాడ్స్ పెంచలయ్య, సిఎంఆర్ అధినేత మోపూరి వెంకట గణేష్,రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ శివ నాగేశ్వరరావు మేనేజర్ వాసు ఉన్నారు.

విజేతకు బహుమతి అందజేస్తున్న ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

పక్షవాతం నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : మానసిక ఒత్తిడిని తగ్గించుకొని... శారీరక వ్యాయామంతో చేయగలిగితే పక్షవాతం దాదాపు మటుమాయమవుతుందని డాక్టర్ పి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఆదివారం నారాయణ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో వైద్యుల బందం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఆర్‌టిసి వరకు వాక్ ఎగైనెస్ట్ స్ట్రోక్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మానసిక ఒత్తిడి శారీరక వ్యాయామం లేని వారికి అధికంగా వస్తుందన్నారు. దీనిని రూపుమాపాలంటే ప్రతి ఒక్కరూ ప్రశాంత జీవనం.. శారీరక వ్యాయామం ప్రత్యేకించి నగరవాసులు నడక ద్వారా పది మందితో కలిసి నడక సాగించినట్లయితే పక్షవాతం అరికట్ట వచ్చన్నారు. ప్రపంచ ప్రపంచ పక్షవాత దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో వైద్యులు నిర్వహించిన వాక్ ఎగనెస్ట్ స్ట్రోక్ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణ వైద్య కళాశాల న్యూరా న్యూరాలజీ విభాగం అధిపతి వైద్యులు ప్రొఫెసర్ ఎన్ఎస్ సంపత్ కుమార్ మాట్లాడుతూ నడక వల్ల జరిగే ప్రయోజనాలు ఆరోగ్యానికి గుండె సంబంధ వ్యాధులకు నడక వ్యాయామం ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తాయని వివరించారు. ఇంకా సూపరింటెండెంట్ డాక్టర్ హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడారు.



క్రైం కార్నర్

ఎటిఎంలో నగదు చోరీకి యత్నం

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని గండిపాళెం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఇండియా-1 ఎటిఎం మిషన్ను ధ్వంసం చేసి నగదు చోరీ చేసేందుకు యత్నించిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బస్టాండ్ సెంటర్లోని ఓ దుకాణ సముదాయంలో గత కొన్నేళ్లుగా ఎటిఎంను ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ సేపథ్యంలో శనివారం అర్ధరాత్రి ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎటిఎంలోకి ప్రవేశించి నగదు అపహరించేందుకు వారు తెచ్చుకొన్న యంత్రాల సహాయంతో మిషన్ను ధ్వంసం చేశారు. మిషన్‌లో నగదు పెట్టిన ప్రదేశం వారు ఎంత ప్రయత్నించినా తెరుచుకోకపోవడంతో వెనుదిరిగారు. ఆదివారం ఉదయం ఎటిఎంలో నగదు తీసుకొనేందుకు ఓ వ్యక్తి వెళ్లగా ధ్వంసం చేసి ఉండడాన్ని గుర్తించాడు. వెంటనే భవన యజమానికి విషయం తెలిపాడు. ఆయన పరిశీలించి ఎటిఎం నిర్వాహకులకు సమాచారం అందించారు. నిర్వాహకుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. అలాగే క్లూస్ టీం అధికారులు ఎటిఎంను పరిశీలించి వేలిముద్రలను సేకరించారు. ఫిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దుకాణంలో రూ.లక్ష చోరీ

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని విరువూరు గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి రమణారెడ్డి, రాధమ్మ దంపతులు ఇంట్లో శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు లక్ష పదివేల రూపాయల నగదు, ఆరు రోల్డ్ గోల్డ్ గాజులు, చోరీ చేసి తీసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. బాధిత యజమాని, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రమణారెడ్డి రాధమ్మ దంపతులు ఇంటి వద్ద ఓ దుకాణం నడుపుకుంటూ ఉన్నారు. రోజులాగే శనివారం రాత్రి భోజనం చేసి ఇంట్లో పడుకుని నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి బీరువాను పగలగొట్టి అందులో ఉన్న లక్ష రూపాయలు నగదు, ఆరు గోల్డ్ గాజులతోపాటు దుకాణం తాళాలు తీసి అందులోని పదివేల నగదును చోరీ చేశారు. అక్కడే ఉన్న పెట్రోల్ బాటిల్లోని పెట్రోల్‌ను వారి వాహనాల్లో పోసుకొని పరారయ్యారన్నారు. ఆదివారం ఉదయం దుకాణం తలుపులు, బీరువ తలుపులు తెరిచి ఉండడంతో గమనించి పరిశీలించగా చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. క్లూస్ టీం వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రైలు నుంచి జారిపడ్డ జార్ఖండ్ యువకుడు

- తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి-కొడవలూరు : రైలులో ఫుట్‌బోర్డులో కూర్చుని ప్రమాదవశాత్తు వ్యక్తి పడిపోయి గాయాలపాలైన ఘటన ఆదివారం కొడవలూరు రైల్వే గేటు వద్ద చోటుచేసుకుంది. వివరాల మేరకు.. జార్ఖండ్‌కు చెందిన అస్తలాల్ మోహతా (26) అనే యువకుడు తాపీ పనులు నిమిత్తం రైలులో కేరళకు వెళుతున్నారు. రైలులో ఫుట్ బోర్డుపై కూర్చుని ప్రయాణిస్తూ నిద్రలోకి జారుకుని కొడవలూరు రైల్వే గేటు వద్ద రైలులో నుంచి జారి పడిపోయాడు. రైలులో నుంచి పడిన యువకుడికి తీవ్ర గాయాలవ్వడంతో 108లో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ యువకుడికి ఎడమ కాలు కింద భాగం బాగా నుజ్జువ్వడంతో వైద్యులు ఆ యువకుడి ఎడమ కాలు కొంత భాగం తొలగించినట్లు రైల్వే ఎస్ఐ అరుణ కుమారి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరు- ముంబై జాతీయ రహదారిపై చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో సుమన్(49) మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బళ్లారి మంచి పెళ్లికి హాజరయ్యేందుకు కొడవలూరు మండలం యల్లాయపాలెంకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో వీరి వాహనం నెల్లూరు - ముంబై రహదారిపై కొండమీద కొండూరు క్రాస్ రోడ్డు వద్దకు వచ్చేసరికి కారు ముందు టైరు పగిలింది. దాంతో కారు అదుపుతప్పి కుడి వైపున ఉన్న నిద్ర గన్నేరు చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో సుమన్ అక్కడికక్కడే మృతి చెందారు. అతని భార్య ఇద్దరు కుమార్తెలకు గాయాలయ్యాయి. కొడవలూరు మండలం యల్లాయపాలెంకు చెందిన సుమన్ బళ్లారిలో వ్యాపారం చేసి జీవిస్తున్నారు. స్వగ్రామానికి వచ్చి వెళ్లే క్రమంలో చోటుచేసుకుంది. ఆత్మకూరు సిఐ వేణు, ఎస్ఐలు ముత్యాలరావు, సాయి ప్రసాద్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి సహాయ చర్యలు. చేపడుతున్నారు.

2న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-ఉదయగిరి : నవంబర్ 2న ఆత్మకూరు ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జెడ్‌పి కోఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళకు ఆయా సంస్థలు పాల్గొంటాయని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గ్యార్మి - ఏ - షరీఫ్ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని జెఆర్‌పేట మద్రాస వీధిలో వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ మాహబుబ్ సుభాని గౌసెపాక్ నిషాని వద్ద గ్యార్మి - ఏ - షరీఫ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వార్డు కౌన్సిలర్ కోడూరు కౌసల్యమ్మ తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా వీరిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. దర్గా వద్ద గొప్పగా శాంతి బోధన కార్యక్రమం నిర్వహించారు. దర్గా వద్ద భక్తుల కోరికలు నెరవేర్చే వరఫలం అందించే కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులుగా షేక్ యస్థాని బాషా, కాలేషా, తదితరులు పరివేక్షించారు. ఇక్కడి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపి నాయకుల నిరసన

ప్రజాశక్తి-కలిగిరి : మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కలిగిరిలో మాజీ ఎంఎల్ఎ నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకట రామారావు ఆధ్వర్యంలో నిజం గెలవాలి కళ్లు తెరిపిద్దాం.. జగనాసుర చీకటి పాలనకు నిరసనగా కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పుసా మాల్యాద్రి, పూసల వెంగప నాయుడు, సుబ్బారావు, స్వర్ణ కొండయ్య, కాకు మహేష్, పుసా బొగ్గవరపు వేణు, కొండపల్లి వెంకట్రావు, లెక్కల రాంబాబు, నిశంకర రామయ్య, సురేష్, ప్యారం నాగిరెడ్డి, రామారావు, చల్లా వెంకీ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ రామిరెడ్డికి ధన్యవాదాలు

ప్రజాశక్తి-బిట్రగుంట : ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసేందుకు సహకరించిన కళాశాల చైర్మన్, ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి కావలి రెడ్‌క్రాస్ తరపున ధన్యవాదాలు తెలిపారు. జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీర నారాయణ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఆర్. రమణ రెడ్డిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ ఎక్కువ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన వారిని గుర్తించి వారిని సన్మానించామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏ.కిరణ్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ వై.కిరణ్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నాగబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కావలి జనసేన ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ గెస్ట్‌గా చిరంజీవి యువత, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు అలా శ్రీనాథ్ అధ్యక్షతన అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతాల వెంకట్రావ్, టౌన్ అధ్యక్షుడు పొబ్బా సాయి, జనసేన నాయకుల, ఫ్యాన్స్ ఆధ్వర్యంలో కొణిదల నాగబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జనసేన పిఏసి సభ్యులు, ప్రధాన కార్యదర్శి నాగబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు, అళహరి సుధాకర్, అలా శ్రీనాథ్, రిషికేష్ మాట్లాడారు. కార్యక్రమంలో కావలి టౌన్ ఉపాధ్యక్షులు నాగార్జున, కె.ఎస్.ఎస్. ఉపాధ్యక్షుడు గుంటుపల్లి కృష్ణయ్య, తోట శరణ్, మండా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పలువురికి సన్మానం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని గాంధీపార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో విష్ణు సహస్రనామ పారాయణాన్ని కడు కమనీయంగా నిర్వహిస్తున్న 40 మంది భక్తులకు ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి పర్యవేక్షణలో శాలువా, పూలమాల, ప్రసాదంతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. అటువంటి భక్తులను సన్మానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, తదితరులు ఉన్నారు.

45రోజులపాటు టిడిపి నేతలు శ్రమించాలి

ప్రజాశక్తి-కావలి

నవంబర్ 1వ తేదీ నుండి డిసెంబర్ 15వ తేదీ వరకు మొత్తం 45 రోజులు ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్త అహర్నిశలు కష్టపడి, ఓటర్ జాబితాలలో ఉన్నవోట్లు పోకుండా, దొంగ ఓట్లు చేరకుండా చూసుకోవాలని, తర్వాత ఓటర్లను నిత్యం కలుసుకుని టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు వివరించి, జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పిలుపునిచ్చారు. పట్టణంలోని మస్సెం గోపాల కృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం కావలి నియోజకవర్గ పార్టీ విస్తృతస్థాయి సమావేశం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసికట్టుగా పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలన్నారు. టిడిపి ప్రభుత్వం అన్ని అభివృద్ధి పనులు చేసినా, జగన్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, అందుకే గెలిచిన తర్వాత వైసిపి ప్రభుత్వమే పనులు చేయకుండా ఉండిపోయారని ప్రజలకు

మాట్లాడుతున్న బీద రవిచంద్ర

తెలియజేయాలని కోరారు. కావలిలో ఎవరు పోటీ చేసినా ఒకటే అని, మాలేపాటి సుబ్బానాయుడును వెయ్యి శాతం అభ్యర్థిగా గెలిపించుకోవాలని కృషి చేస్తున్నామన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కాకాణి మంత్రిగా ఉండి 'పెద్దదంతో' జిల్లా వైసిపిలో మూడు వికెట్లు అవుట్ అయ్యాయన్నారు. ఈ సందర్భంగా "న్యాయం గెలవాలి" కార్యక్రమంలో భాగంగా కళ్లకు గంతలు కట్టుకుని 5 నిముషాలపాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో టిడిపి నాయకులు బొమ్మి సురేంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మొగిలి కల్లయ్య, గ్రంధి యానాదిశెట్టి, పోతుగంటి అలేఖ్య, మన్నవ రవిచంద్ర, పొట్లూరు శ్రీనివాసులు, అన్నపూర్ణ శ్రీను, షేక్.మస్తాన్, బొట్లగుంట శ్రీహరి నాయుడు, మాలేపాటి నాగేశ్వరరావు, జి.శ్రీదేవి చౌదరి, ఆవుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరిలోని బొల్లినేని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయగిరి నియోజకవర్గ టిడిపి విస్తృత స్థాయి సమావేశం మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు, మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర టిడిపి ఆదేశాలు మేరకు నవంబర్ 1 వ తేదీ నుండి "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమం 45 రోజులు పల్లెపల్లెకు, గ్రామ గ్రామానికి వెళ్లి చంద్రబాబు ప్రవేశ పెట్టబోయే పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. క్లస్టర్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్, యూనిట్ ఇన్‌ఛార్జులు ఓటర్ లిస్టులు, ఓట్లు మార్పులు చేర్పుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరి క్రిష్ణ, చెంచుల బాబు యాదవ్, కంభం విజయ రామిరెడ్డి, 8మండలల కన్వీనర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై యాజమాన్యం నిర్లక్ష్యం

ప్రజాశక్తి-కోవూరు

హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించ డంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి చూపుతుందని కార్మికులు పేర్కొన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఇనమడుగు సెంటర్‌లో గత నాలుగు రోజులుగా వారు నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల పైనుండి గోదాములలో పనిచేస్తున్నామని, మిగతా ప్రాంతాలలో ఇస్తున్న కూలిని ఇవ్వమని అడగడం తాము చేసిన నేరమా అని ప్రశ్నించారు. అదనంగా కూలి పెంచాలని తాము అడగలేదన్నారు. తమ పేరుతో తీసుకుంటున్న లారీ లోడింగ్ మామూలు డబ్బులను తమకే ఇవ్వమని అడిగితే అది అన్యాయమా అని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి తమ కడుపులు కొట్టడం ఎంత మేరకు న్యాయమన్నారు. ఇనమడుగు సెంటర్లో ఉన్న దళితవాడలకు చెందిన మాపై యాజమాన్యం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సరైన చర్య కాదన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, కోవూరు మండల కార్యదర్శి గండవరపు శేషయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బిపి నరసింహ, సిఐటియు నాయకులు దామోదర్ రెడ్డి, శ్రీనివాసులు, లోకేష్, సురేంద్ర, డివైఎఫ్ఐ నాయకులు జగదీష్, శేఖర్, ఇనుమడుగు సెంటర్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సిపిఎంకు రూ.5వేలు విరాళం

ప్రజాశక్తి-కోవూరు : రాష్ట్ర వృత్తిదారుల కన్వీనర్ సభ్యులు గుంజి దయాకర్ సిపిఎం కోవూరు మండల కమిటీకి ఆదివారం విరాళంగా రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమార్తె వివాహం నేపథ్యంలో పార్టీకి నగదును ఇచ్చినట్లు తెలిపారు. సిపిఎం కోవూరు మండల కార్యదర్శి గండవరపు శేషయ్య, దయాకర్‌కు పార్టీ తరపున అభినందనలు తెలిపారు.

సింహగర్జనకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-మర్రిపాడు

దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ సుభాన్, షేక్ అల్తాఫ్ ఆధ్వర్యంలో చలో గుంటూరు సింహగర్జన మహాసభకు మండలం నూర్‌బాషా అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా సమక్షంలో అధికసంఖ్యలో దూదేకుల ముస్లిం సోదరులు బయల్దేరారు. చట్టసభలో దూదేకుల కులస్తులకు సముచిత స్థానం కల్పించాలని, నూర్ బాషా దూదేకుల కులస్తులపై చిన్నచూపు చూస్తున్న వారికి ఈ సింహగర్జనతో దూదేకుల బలం ఏంటో చూస్తారని జిల్లా నూర్‌బాషా దూదేకుల యూత్ అధ్యక్షులు షేక్ సుభాన్ పేర్కొన్నారు. అనంతరం మండల నూర్ బాషా దూదేకుల సంఘం అధ్యక్షులు షేక్.మహబూబ్ బాషా మాట్లాడుతూ దూదేకుల కులస్తులు రాష్ట్రంలో 20 లక్షలు మంది ఉన్నారని, జనాభా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు దూదేకుల వారికి చట్టసభలలో తగిన ప్రాతినిధ్యం కల్పించట్లేదన్నారు. అంతేకాకుండా రాజకీయ పార్టీలు దూదేకుల కులస్థులకు అధికారంలో భాగస్వామ్యం కల్పించాలన్నారు. మైనారిటీ పదవులలో వర్గీకరణ ప్రకారం దూదేకులకు పదవులు ఇవ్వాలని, బడ్జెట్‌లో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మైనారిటీలకు ఏ రాజకీయ పార్టీ నూర్‌బాషా దూదేకుల ముస్లిం కులస్తులకు చట్టసభలలో అవకాశం కల్పిస్తుందో ఆ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువత నూర్ బాషా ఉపా ధ్యక్షులు జాహిర్, మహిళా అధ్యక్షులు వహీదా సర్పంచ్ మస్తాన్, ఖాదర్‌బాషా, మర్రిపాడు యువత తదితరులు పాల్గొన్నారు.

'కాకర్ల' ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-ఉదయగిరి : కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథంతో 261 మందికి ఉచిత వైద్య పరీక్షలు మందులు పంపిణీ చేశారు. ఆదివారం దుత్తలూరు మండలం మండ్ల నాయుడుపల్లి మాలక్ష్మమ్మ రచ్చబండ వద్ద 159వ రోజు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సంజీవని ఆరోగ్య రథంతో అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. 165 మందిని డాక్టర్లు వివిధ ఆరోగ్య సమస్యలు పరీక్షించి 96మంది కంటి చూపు సమస్యలతో పాటు మొత్తం 261 మందికి చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం టిడిపి నాయకులు ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ వైద్య శిబిరాన్ని సందర్శించి అందిస్తున్న వైద్య సేవలను గ్రామస్తుల నుండి ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కడిగిన ముత్యంలా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో తిరిగి రావాలని జగన్మోహన్ రెడ్డి నిరంకుశ రాక్షస పాలనతో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై గ్రామస్తులతో నల్లజెండాలతో శాంతియుత నిరసన తెలిపారు.

వ్యాయామంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రతిరోజూ అరగంట సేపు వ్యాయామం చేయడం ఆరోగ్యానికి మంచిదని బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శశి పేర్కొన్నారు. ఆదివారం బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు గుత్తి దామోదర్ ఏర్పాటు చేసిన పౌష్టికాహారం ఆదివారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శశి కుమార్, గౌరవ అధ్యక్షుడు ఏకే సుందర్ రాజ్ మాట్లాడుతూ బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆదివారం అసోషన్ సభ్యులు పౌష్టిక ఆహారాన్ని అందిస్తారని, అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ -16 పిల్లలకు సమ్మర్ ఫుట్బాల్ కోచింగ్ నిర్వహించి వారికి అవసరమైన జెర్సీలను అందజేశామని తెలిపారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పి.జీవన్ కుమార్, జనార్ధన్, శ్రీను, సత్యనారాయణ, చప్పిడి రవి, గుత్తి సుధాకర్, ప్రభాకర్, బర్నాడ్, ఎస్ ఎస్ మీనా, నాగరాజు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది..

రక్తదానం చేస్తున్న ఆర్.డి.ఒ శీనానాయక్, అధికారులు

ప్రజాశక్తి-కావలి : ఒకరి రక్తంతో ముగ్గురి ప్రాణాలను కాపాడొ చ్చని, ఒక రక్తదాన శిబిరం నిర్వహణ ద్వారా వందలాది ప్రాణాలకు భరోసా కల్పించవచ్చని రెడ్‌క్రాస్ రక్తకేంద్రాల రాష్ట్ర సమన్వయాధికారి బివిఎస్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రెడ్‌క్రాస్ భవనంలో జాతీయ రక్తదాన దినోత్సవాల సందర్భ ంగా రక్తదాన ప్రేరేపకులను ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ, కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సేవలు రాష్ట్రంలోని పలు నగరాలకు ధీటుగా ఉన్నాయన్నారు. ఇటీవల కావలిలో టీం సేవియర్స్ నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం రాష్టంలో గుర్తింపు పొందింద న్నారు. కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, కావలి ఆర్‌డిఒ, రెడ్‌క్రాస్ అధ్యక్షులు వికె శీనానాయక్ మాట్లాడు తూ రక్తసేకరణ, విపత్తు నిర్వహణలో రెడ్‌క్రాస్ కావలి శాఖ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిం దని తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ సేవలను విస్తరిస్తామన్నారు. కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ, కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సహకారంతో రక్తకేంద్రాన్ని ఆధునీకరించామన్నారు. కార్యక్రమంలో టీం సేవియర్స్, అభ యం, పవన్ కళ్యాణ్ ఫాన్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్‌టిసి, రెవెన్యూ శాఖలు, పలు విద్యా సంస్థల నిర్వాహకులకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, తహశీల్దార్ మాధవరెడ్డి, ఆర్‌టిసి డిఎం రాపూరు శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్ శ్రీనివాసకిరణ్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నాంజ నేయులు, కలికి శ్రీహరిరెడ్డి, దగదర్తి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు తాళ్లూరి ప్రసాద్ నాయుడు, ప్రణీత్, అభయం శ్రీవాణి, ఎంవి సిద్ధు పాల్గొన్నారు.

శంకర్ నేత్రాలయ సేవలు వినియోగించుకోవాలి

ప్రారంభిస్తున్న ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

శంకర నేత్రాలయ సేవలు ప్రజలంతా వినియోగించుకోవాలని డిఆర్‌డిఒ మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మహిమలూరు గ్రామంలో శంకర్ నేత్రాలయ ఉచిత నేత్ర చికిత్స వెంకటేశ్వర మహిమ ట్రస్ట్ నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. సతీష్ రెడ్డి మాట్లాడుతూ శంకర నేత్రాలయం ఏడాదిలోనే మహిమలూరులో ఏర్పాటు చేయడాన్ని అభినందించాలన్నారు. ప్రపంచ స్థాయి అత్యుత్తమ పరికరాలతో చికిత్సలు చేయడం ఈ మొబైల్ కేంద్ర ప్రత్యేకత అని తెలిపారు. గతంలో చేసిన ఆపరేషన్లు చేయించుకున్న వారు బాగున్నారని తెలిపారు. ప్రస్తుతం 150 పైనే ఆపరేషన్ చేసే అవకాశం ఉంటుందన్నారు. కంటికి శాస్త్ర చికిత్సల అవసరం అందరూ ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం ఎస్‌పి తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సతీష్ రెడ్డి స్వగ్రామానికి అభివృద్ధి పనులు చేస్తూ గ్రామం అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తూ ఉంటారని తెలిపారు. డిఎస్‌పి కోటారెడ్డి, సాంబ శివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి, కుడుముల సుధాకర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, యానాదిరెడ్డి, నారాయణరావు, రమణారెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్, శంకర్ నేత్రాలయం ఆర్గనైజర్ డాక్టర్ అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ రామ్‌సింగ్‌కు న్యాయం చేయాలి

నిరసన చేపడుతున్న ఆర్‌టిసి కార్మికులు

ప్రజాశక్తి-కావలి

ఇటీవల కావలిలో ఆటోనగర్ బస్ డిపో డ్రైవర్ రామ్‌సింగ్‌పై దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకుని, వెంటనే అరెస్ట్ చేయాలనీ కోరుతూ ఆదివారం స్థానిక డిపో ఎదుట ఆర్.టి.సి. కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్‌పై అసాంఘిక శక్తులు చేసిన దాడిని ఖండిస్తున్నామని తెలిపారు. అధికార పార్టీ అండతో పోలీసులు సరైన సెక్షన్లు పెట్టకుండా, కేసును నీరుగారుస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డ్యూటీలో ఉన్న ఆర్‌టిసి డ్రైవర్ విధులను అడ్డుకున్న దుండగులపై ఐ.పి.సి 354 సెక్షన్ కింద కేసు పెట్టాలని జిల్లా పోలీసు అధికారులను కోరారు. భవిష్యత్తులో ఆర్.టి.సి. సిబ్బందిపై మరెవరూ దాడి చేయకుండా ఉండేలా సిబ్బందికి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ఎస్‌డబ్ల్యూఎఫ్, ఎన్.ఎం.యు., ఇయు. ఇతర అన్ని ట్రేడ్ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

2న ఎంజిఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతి సందర్భంగా నవంబర్ 2న ఉదయం 10 గంటలకు డైకాస్ రోడ్ సెంటర్, పొదలకూరు రోడ్డులో ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి తెలిపారు. కావున మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపిపిలు, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, జెసిఎస్ కన్వీనర్స్, మండల కోఆప్షన్ సభ్యులు, పిఎసిఎస్ అధ్యక్షులు, డైరెక్టర్లు, వివిధ దేవాలయాల ధర్మకర్తల మండలి చైర్మన్‌లు, సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, మేకపాటి అభిమానులు, సోషల్ మీడియా ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎంజిఆర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

31న చైతన్య సభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

స్థానిక మున్సిపల్ బస్టాండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 31న మంగళవారం బహుజన రాజ్యాధికార చైతన్య సభ నిర్వహిస్తున్నట్లు బిఎస్‌పి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభ మధ్యాహ్నం 3 గంటలకు ఆర్‌టిసి బస్టాండ్ నుండి ర్యాలీ, 4 గంటలకు భారీ బహిరంగ సభ మున్సిపల్ బస్టాండ్ వద్ద జరుగుతుందన్నారు. నియోజకవర్గ పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు అతిథులుగా బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి, బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు క్రాక్ టూరు పుష్పాంజలి, జిల్లా ఇన్‌ఛార్జి బి.శ్రీరామ్., జిల్లా ఇన్‌ఛార్జ్ పాలెపు మస్తానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ ఘని, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంజి వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కడింపాటి అశోక్, జిల్లా కోశాధికారి మర్రి రామచంద్రయ్య పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని బిఎస్‌పి ఆత్మకూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి నంద ఓబులేసు, నియోజకవర్గ కన్వీనర్ చెన్నుపల్లి రామకృష్ణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ పిలుపునిచ్చారు.

బస్సుయాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి పట్టణ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల వైసిపి కన్వీనర్ గానుగపెంట ఓబులరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే ఈ యాత్రకు మంత్రులు, ఎంఎల్ఎలు పాల్గొంటారని, మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

టిడిపిలో వైసిపి నేతల చేరిక

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరిలో పలువురు వైసిపి కార్యకర్తలు ఆదివారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఉదయగిరి ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకటరామారావు ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ప్రముఖ అరటికాయల వ్యాపారి బండారు మల్లికార్జున నేతృత్వంలో టిడిపిలో చేరారు. వైసిపి సిద్ధాంతాలు నచ్చక టిడిపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు. 2024లో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చూడాలనేదే ఆకాంక్ష అని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పోలేట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, చంచల బాబు యాదవ్, ఉదయగిరి మాజీ మార్కెటింగ్ అధ్యక్షులు మన్నేటి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ బి.కృష్ణారెడ్డి, కార్యదర్శి కాకు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని వైట్‌హౌస్ సమావేశ మందిరంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం కావలి డివిజన్ బిసి సంక్షేమ సంఘ నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ కమిటీలో కావలి డివిజన్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వట్టికాళ్ల సుధీర్ కుమార్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఉరిటి గోవిందు, ప్రధాన కార్యదర్శిగా చిన్నిప్రసాదు, ఉపాధ్యక్షులుగా మల్లిబోయిన మధుబాబు యాదవ్, చిరుమామిళ్ల ప్రసాదు, కార్యదర్శిగా దాసరి లోకేష్, లీగల్ అడ్వైజర్‌గా పోలేపల్లి శ్రీనివాసులును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో బిసిలకు జనాభా ప్రతిపాదికన ఎంఎల్ఎ సీట్లను కేటాయించాలని జిల్లాకు మూడు సీట్లను కేటాయించాలని తెలిపారు. అనంతరం కావలి డివిజన్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వట్టికాళ్ల సుధీర్ బాబు మాట్లాడుతూ బిసిల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామచంద్రారెడ్డి భవన్‌లో శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు : కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ రామచంద్రారెడ్డి భవనంలో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఉదయం క్లాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియం వెంకటేశ్వర్లు, మధ్యాహ్నం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు భోదించారు. దానికి సుమారు 100 కౌలు రైతులు హాజరయ్యారు. రైతు సంఘం కార్యదర్శి మూలి వెంగయ్య, అధ్యక్షులు శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రా రాజ్ గోపాల్ పాల్గొన్నారు. మొదటగా వ్యవసాయ పితామహుడు ఎంఎస్ స్వామినాధన్ చిత్ర పటానికి కౌలు సంఘం సీనియర్ నాయకులు పి.చంద్రమౌళి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ మొత్తం క్లాస్‌కి ప్రిన్సిపాల్‌గా ముత్యాల గురునాధం వ్యవహరించారు.

పల్లెలకూ బస్సు సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి వరికుంటపాడు

మండలంలోని పల్లె ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు. సమయానికి బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఆటోల కోసం పడిగాపులు కాయడంతోనే సమయం వృథా అవుతుదని ఆవేదన వ్యకం చేశారు. ముఖ్యమంత్రి అందిస్తున్న ఉచిత విద్యతోపాటు తమ పిల్లలకు సురక్షితమైన ప్రయాణాన్ని కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉదయం లేవగానే ఆటో కోసం పడి పడిగాపులు కాస్తూ నరక ప్రయాణం చేస్తూ విద్యను అందుకుంటున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే పల్లె ప్రాంతాలకు ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులను, ప్రజలు ఆదుకోవాలన్నారు. ప్రకాశం జిల్లా పామూరు మండలం నుండి వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి మీదగా నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరికి అక్కడనుండి తిరిగి పామూరుకి వచ్చే విధంగా బస్ సర్వీసును ఏర్పాటు చేస్తే ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలియజేస్తున్నారు. నిత్యం వందలాదిమంది వివిధ పనుల నిమిత్తం పామూరు వెళ్తూ అలాగే రిజిస్ట్రేషన్‌లతో పాటు అనేక విషయాలకు సంబంధించి ప్రజలు ఉదయగిరి నియోజకవర్గానికి వెళ్తూ ఉంటారని ఈ రెండు ప్రాంతాలను అనుసంధానం చేస్తూ బస్సు సౌకర్యం ఎంతో అవసరని ముఖ్యంగా

బస్సు కోసం పడిగాపులు కాస్తున్న విద్యార్థులు

ఉన్నత పాఠశాల, కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు ఈ బస్సు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నారు. విరువూరు, కృష్ణంరాజు పల్లి, నార్త్ కొండాయపాలెం, ధర్మవరం, పెద్దిరెడ్డిపల్లి, తోటల చెరువుపల్లి, గ్రామాల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో రోజుకు మూడుసార్లు ఈ రూట్లో బస్సు నడిచేవని దానిని దృష్టిలో ఉంచుకొని ఆ బస్సును పునరుద్ధరిస్తే ఎన్నో ఇబ్బందులు తొలగతాయని పేర్కొంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, ఆర్‌టిసి యాజమాన్యం గుర్తించి ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు.

ఈ మేరకు డిపో మేనేజర్ శ్రీనివాసులును వివరణ కోరగా.. ఆయన అక్కడి పరిస్థితులను పరిశీలించి బస్సు ఏర్పాటు చేస్తానని తెలియజేశారు.

పాస్ పోర్ట్ పోయింది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కలిగిరి మండలం, వెలగపాడు పంచాయతీ, కొత్తూరు గ్రామానికి చెందిన **అత్తంటి వంశీకృష్ణ** (27) తండ్రి **సుబ్బారావు** కు సంబంధించిన **పాస్ పోర్ట్ నెంబర్: V5437842** గల పాస్ పోర్ట్ మోటార్ సైకిల్ పై కొత్తూరు నుండి కలిగిరికి **తేది:11-10-2023** న వస్తుండగా దారిలో పోయినది. **ఆధార్ నెంబర్: 8080 2876 5423** ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు

అత్తంటి వంశీకృష్ణ, తండ్రి **సుబ్బారావు**
కొత్తూరు గ్రామం, వెలగపాడు పంచాయతీ,
కలిగిరి మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్: **9700056773.**

మహారాజశ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,ఒంగోలు

IA No : 303/2022
in
OS No : 372/2019

బాశం వెంకటేశ్వర్లు ... పిటిషనరు
వర్సెస్
నలమోతు కొండయ్య (డైడ్)వగైరా ... ప్రతివాదులు

To
R5)
నలమోతు హరిబాబు తండ్రి కొండయ్య
కొండ సముద్రంగ్రామం, వలేటివారిపాలెం
మండలం, నెల్లూరు జిల్లా

నోటీసు

పై నెంబరు దావాలో ప్రతివాది నలమోతు కొండయ్య చనిపోయినందున మిమ్ములను వారసులుగా చేర్చేందుకుదాఖలైన IANo:303/ 2022 లో ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు కావలెనని తీసుకొనక కాలయాపన చేయుచున్నావు కావున కోర్టు వారు మీకు IA No: 303/2022 లో మీకునోటిసు నిమిత్తమై తేది 08-11-2023 వాయిదా వేసిఉన్నారు కావున ఆరోజు ఉదయం 10:30కి పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను లేనిచో కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 29-10-2023

ఇట్లు
కోలా శివప్రసాద్
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు